అడెల్లి అమ్మవారికి పీపీ రూ.51వేల విరాళం

సారంగాపూర్, అక్టోబర్ 29 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయానికి నిర్మల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద్‌రావు మంగళవారం రూ.51వేల విరాళాన్ని అందజేశారు. అడెల్లి పోచమ్మ అమ్మవారు మహిమ గల తల్లి అని, భక్తులు కోరిన మొక్కులను పోచమ్మ తల్లి తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఇక్కడ ఆలయ సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, తదితరులున్నారు.

ఆర్టీసీలో ముగిసిన హెల్త్ చాలెంజ్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 29 : నిర్మల్ ఆర్టీసీ డిపోలో ఈనెల 24 నుంచి నిర్వహిస్తున్న గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమం మంగళవారంతో ముగిసిందని ఆర్ఎం సోలోమాన్ తెలిపారు. ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సతీమణులు హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఎం ప్రతిమా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో అనారోగ్యం

ఎదులాపురం, అక్టోబర్ 29: మాదకద్రవ్యాల వినియోగంతో ఆనరోగ్య సమస్యలు వస్తాయని కళాశాల ప్రిన్సిపల్ అతీక్ బేగం అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఇక్కడ మాస్టర్ ట్రైనర్ కోటయ్య, వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కృనాల్, గోపాల్ తదితరులున్నారు. కాగా, ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల నెహ్రూ యువ కేంద్ర సహకారంతో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి విద్యార్థులు విధులు నిర్వహించారు. ఇక్కడ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్, ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్‌బేగం, జిల్లా యువజన అధికారి సుశీల్ భడ్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎన్సీసీ కేర్ టేకర్ చంద్రకాంత్, ఎన్ఎస్ఎస్ పీవోలు పృథ్వీరాజ్, యాకూబ్ అలీ, క్యాడెట్లు, వలంటీర్లున్నారు.

వైద్య పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 29: జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ దవాఖానలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు జిల్లా దవాఖాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనెస్థీషియాసిస్ట్(2), గైనకాలజిస్ట్(2) పీడియాట్రిషియన్(2), ఈఎన్‌టీ(1), రేడియాలజిస్ట్(1), జనరల్ సర్జన్ (3), జనరల్ మెడిసిన్(2), సివిల్ అసిస్టెంట్ సర్జన్(జడీఎంవోస్)10 పోస్టులు ఒప్పంద ప్రాతిపదికన నియమించనున్నట్లు తెలిపారు. అర్హులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జిల్లా దవాఖానల పర్యవేక్షణాధికారి కార్యాలయం నిర్మల్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కార్యాలయంలో నవంబర్ 5న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు అందజేయాలన్నారు. అదేరోజు సాయంత్రం ఎంపిక ప్రక్రియ వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా నియామకం చేసామని తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

సారంగాపూర్, అక్టోబర్ 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జామ్ బాలికల గురుకులం, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో రాబోయే ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీపీఎస్ అభ్యర్థి కృష్ణారావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పాత పెన్షన్ విధానం సాధిస్తామని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ అధ్యాపకులు, ఉపాధ్యాయులున్నారు.

ఆయిల్ పామ్ సాగు చేసి రాయితీ పొందండి

కుభీర్, అక్టోబర్ 29 : మండలంలోని రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేసి ప్రభుత్వం ఉద్యాన, పట్టు పరిశ్రలశాఖ ద్వారా కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ప్రీ యూనిక్ ఇండియా ఖైంసా ఏరియా మేనేజర్ ఆడెపు శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక ఆయిల్‌పామ్ మొక్క రూ.20కే అందజేస్తామమని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మట్కా నిర్వాహకుడి అరెస్ట్

ఎదులాపురం, అక్టోబర్ 29: ఆదిలాబాద్ పట్టణంలోని పెన్‌గంగ భవన్ సమీపంలో ఖానాపూర్‌కు చెందిన ప్రతాప్ మట్కా నిర్వాహకుడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్ తెలిపారు. అతని వద్ద నుంచి మట్కా చీటీలు, రూ.6040 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

దిలావర్‌పూర్, అక్టోబర్ 29 : రైతులు వరి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని నిర్మల్ రైతుసేవ సహకార సంఘం చైర్మన్ దర్మాజీగారీ రాజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని న్యూ లోలం, దిలావర్‌పూర్ గ్రామాల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. సన్న రకం వడ్ల కోనుగోలు చేసే కేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని నాయకులు, అధికారులకు రైతులు విన్నవించారు. ఇక్కడ సహకార సంఘం సీఈవో ఆశోక్, సంఘం ఉపాధ్యక్షుడు దుప్పి సాయన్న, డైరెక్టర్లు తమ్మల ముత్యం, రాజలింగం, పాల్దే అనిల్, ఓడ్నం కృష్ణ, మంద మల్లేశ్, దనే నర్సయ్య, రాజరెడ్డి, నర్సయ్య, శ్రీహరి,రైతులున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గుడిహత్నూర్, అక్టోబర్ 29: మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. ఇచ్చోడ మండలం కోకస్‌మన్నూర్‌కు చెందిన భార్యాభర్తలు మధూకర్-రమ్య బైక్‌పై ఆదిలాబాద్ వస్తుండగా కళాశాల వద్ద వారిని వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వావానం ఢీకొని వెళ్లిపోయింది. వారు తీవ్ర గాయాలతో కింద పడిపోగా, వారిని జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతో రమ్య (30) మృతి చెందగా, మధూకర్ చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు భరంపూర్ విద్యార్థులు

తలమడుగు, అక్టోబర్ 29 : మండలంలోని భరంపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గుర్నులే వంశీ అండర్-17 విభాగంలో మెరుగు అర్చిత్, అండర్-14 విభాగంలో సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైనట్లు పీడీ రవీందర్ జాదవ్ తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, శశికళ ఉన్నారు.

సీఎంను కలిసిన ఆర్జీయూకేటీ వీసీ

బాసర, అక్టోబరు 29 : బాసర ఆర్జీయూకేటీ ఇంచార్జీ వీసీ గోవర్ధన్ మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసారు. హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల సీఎం నివాసరంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్జీయూకేటీ బాసరకు ప్రభుత్వం, సీఎం సహాయ సహకారాలు ఉండాలని కోరినట్లు ఆయన తెలిపారు.

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 29 : అంగన్‌వాడీలు, ఆయాలు సమయపాలన పాటించాలని శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జి మిల్క సూచించారు. మంగళవారం సిరికొండ మండలంలోని చిన్నగోదుమల్లె, రాంపూర్‌గూడెల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట సిరికొండ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద ఉన్నారు.

బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

బైంసా, అక్టోబర్, 29: బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమించిన ఆనంద్‌రావు పటేల్, వైస్ చైర్మన్ ఫారుఖ్ హైమద్‌తోపాటు డైరెక్టర్లను మంగళవారం పీఏసీఎస్ చైర్మన్‌తోపాటు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ అమెడ దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్‌రావు, మున్నురుకాపు సంఘం నాయకులు చొండి రాజేశ్వర్, మాంజరి రాందాస్, ఆర్ఎంపీ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు మోహన్ ఉన్నారు.

బోథ్ : అందూర్‌లో కోలాటం ప్రదర్శిస్తున్న పెండల్‌ధరి యువకులు

నార్నూర్: మాన్కాపూర్‌లో కోలాటం ఆడుతున్న ఆదివాసీలు



ఇంద్రవెల్లి : ఏత్మాసుర్ పేన్ దేవతలకు పూజలు

అంబరాన్నంటిన దండారీ సంబురాలు

తాంసి, అక్టోబర్ 29 : దీపావళి పర్వదినం సందర్భంగా వారం రోజుల ముందు నుంచే తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆదివాసీ గ్రామాల్లో జరిపే దండారి సంబురాలు అంబరాన్నంటాయి. ఆదివాసీ కళాకారులు గుస్సాడీ నృత్యాలు చేస్తూ వివిధ రకాల వేషధారణలతో సంప్రదాయ వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఇక్కడ ఆయా గ్రామాల పటేళ్లున్నారు.

బేల, అక్టోబర్ 29: దండారీ ఉత్సవాల్లో కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. బాది పంచాయతీ పరిధిలోని గ్రామాలను మంగళవారం సందర్శించి దుస్తులు పంపిణీ చేశారు. ఇక్కడ జైనథ్, బేల మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ సవాపురే, తదితరులున్నారు.

బోథ్, అక్టోబర్ 29 : మండలంలోని గిరిజన గూడేల్లో మంగళవారం అందూర్, పార్డి(కే), సాంగ్వి, నిగిని, పిప్పల్‌ధరి గ్రామాల్లో గుస్సాడీలు సందడి చేశారు. యువకులు కొలాటం ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. భజన సంకీర్తనలు ఆలపించారు. మహారాష్ట్రలోని పాటోద మార్కగూడ నుంచి వచ్చిన దండారిలు పార్డి(కే)లో సందడి చేశారు. గ్రామస్తులతో కలిసి భోజనాలు చేశారు.

తలమడుగు, అక్టోబర్ 29 : తలమడుగు మండలంలోని పునగూడ గ్రామానికి ఆదిలాబాద్ రూరల్ మలేబోరిగామ దండారి గుస్సాడీలను ఆదివాసులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం అతిథులతో కలిసి గ్రామస్తులు నృత్యాలు చేస్తూ తమ దేవతను తలుచుకుంటూ ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుమ్ర జ్ఞానేశ్వర్, గ్రామ పటేల్ కుమ్ర గంగాధర్, మహాజన్, సిడాం లక్ష్మణ్, బాష్కర్, కోవ భీంరావ్, సిడాం జ్యోతిరాం, కుమ్ర ఛత్రపతి, కుమ్ర శంకర్, గ్రామస్తులున్నారు.

దస్తురాబాద్ : నృత్యాలు చేస్తున్న ఆదివాసీలు

నార్నూర్, అక్టోబర్ 29: నారూర్ ఉమ్మడి మండలంలోని మాన్కాపూర్, బలాన్‌పూర్, నాగల్‌కొండ, లోకారి(కే)తోపాటు పలు గ్రామాల్లో మంగళవారం దండారి బృందం సభ్యులు అతిథులుగా వెళ్లి అతిథి మర్యాదలు తీసుకున్నారు. సంప్రదాయ వాయిద్యాలు మధ్య గుస్సాడీలు, యువకులు, మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలు కొలాబొడితో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

దస్తురాబాద్, అక్టోబర్29 : దస్తురాబాద్ మండలంలోని గొడిసర్యాల, మున్యాల, భూత్కుర్, ఆకొండపేట, రేవోజిపేట, చెన్నూర్, మల్లాపూర్ గోండు గూడేల గ్రామాల్లో మంగళవారం దండారీ ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్నాయి. గుస్సాడీ ఆటా పాటలు, కోలాటాలతో సందడి చేస్తు గుస్సాడీ నృత్యాలు ప్రదర్శించారు.

ఇంద్రవెల్లి, అక్టోబర్29 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని మారుమూల గ్రామాలైన కోయల్‌పాంద్రి, హీరాపూర్ గ్రామాల్లో ఆదివాసీ గిరిజనులు అతిథి మర్యాదల మధ్యలో జరుపుకుంటున్న గుస్సాడీ దండారీ ఉత్సవాలు నేటితో 60ఏళ్లను పూర్తి చేసుకున్నాయి. మంగళవారం మండలంలోని హీరాపూర్ గ్రామానికి చెందిన గుస్సాడీ దండారీ బృందంకు మండలంలోని కోయల్‌పాంద్రి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు ఆహ్వానించి వారికి అతిథి మర్యాదలు చేశారు. గుస్సాడీ దండారీ సభ్యులకు గ్రామస్తులు సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ ఘన స్వాగతం చేశారు. ఇక్కడ గ్రామాల పెద్దలు ఆర్కా నాగోరావ్‌పటేల్, తొడసం ఇస్రుపటేల్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు పుర్కా చిత్రు, తొడసం నాగోరావ్, మారుతి, హరిదాస్, గేడం యశ్వంత్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను మరవొద్దు

ఇచ్చోడ (సిరికొండ), అక్టోబర్ 29 : సంస్కృతి సంప్రదాయాలను మరవొద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ అన్నారు. మంగళవారం సిరికొండ మండలంలోని సాత్‌మోరి గ్రామంలో దండారి ఉత్సవాల్లో పాల్గొని, దేవతలకు పూజలు చేశారు. ఐటీడీఏ పరిధిలోని వెయ్యి గ్రామాల్లో ప్రతి దండారికి రూ.15 వేలు చొప్పున అందిస్తామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులున్నారు.

ఇచ్చోడ (సిరికొండ) : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్

గురుకుల కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం సభ్యులు

ఎదులాపురం, అక్టోబర్ 29 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం సభ్యులు సందర్శించారు. దేశ వ్యాప్తంగా కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో భాగంగా నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్(ఎన్ఏఏసీ) బృందం సభ్యులు మంగళవారాలు సందర్శించారు. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. బృంద సభ్యుల్లో అస్సాం గౌహతి యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ప్రతాప్ జ్యోతి, మంగళూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ జయరాజ్ ఆమీన్, పుణె కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నీటోలే ఉన్నారు. కళాశాల సౌకర్యాలు వసతులపై బృందం సంతృప్తి వ్యక్తం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న తెలిపారు. ప్రిన్సిపల్ వెంట స్పెషల్ అధికారి సతీశ్ గౌడ్ ఉన్నారు.

కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం సభ్యులు

ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్,29: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు ఉదగిరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐఏంఏ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో ఆయన ఎన్నికైనట్లు ఐఏంఏ రాష్ట్ర అధ్యక్షుడు కాళీప్రసాద్‌రావు, జాతీయ నాయకులు దిలీప్‌భానిషాలి, రవీందర్‌రెడ్డి తెలిపారు. దీంతో నిర్మల్ ఐఎంఏ వైద్యులు డాక్టర్ చక్రధారి, మురళీధర్, సుభాష్‌రావు, ప్రమోద్‌చంద్రారెడ్డి, ఉప్పు కృష్ణంరాజు, రమేశ్, సురేశ్, ముఖేశ్, దామోదర్‌రెడ్డి, అనిల్‌యాదవ్, తదితరులు అభినందించారు.



రామకృష్ణను అభినందిస్తున్న ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో ఆదిలాబాద్‌కు మూడోస్థానం

ఎదులాపురం, అక్టోబర్ 29 : జాతీయస్థాయి పోటీల్లో భాగంగా తెలంగాణ విద్యా పరిశోధన మండలి నిర్వహించిన రాష్ట్రస్థాయి సెమినార్‌లో ఆదిలాబాద్ జిల్లాకు మూడోస్థానం దక్కింది. హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీలో మంగళవారం జరిగిన సెమినార్‌లో అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో పట్టణంలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని లుందే వృందా సాన్వి మూడోస్థానంలో నిలిచింది. కృత్రిమ మేధస్సు సామర్థ్యాలు సందేహాలు అనే అంశంపై జరిగిన పోటీల్లో స్థానం కైవసం చేసుకున్నారు. పోటీల్లో మూడోస్థానం దక్కించిన విద్యార్థిని లుందే వృందా సాన్వి ఎస్ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేశ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థినికి, గైడ్ టీచర్ సారిక దేశ్‌పాండేకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, జిల్లా సహాయ సైన్స్ అధికారి ఆరె భాస్కర్ అభినందించారు.

అవార్డు అందుకుంటున్న విద్యార్థినులు

శ్రీలక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

జైనథ్, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీలక్ష్మీనారాయణ స్వామిని మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్న దర్శించుకున్నారు. ఆయనతోపాటు లోహిస్రా మండల మాజీ జడ్పీటీసీ నారాయణ రెడ్డి, ముధోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కలిసి దర్శించుకొని ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్ దేవన్న, ఆలయ మాజీ చైర్మన్ పూండ్రు వెంకట్ రెడ్డి, నాయకులు గణేశ్ యాదవ్, అడెల్లు, భూమన్న ఉన్నారు.

లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి జోగు రామన్న

సర్వేకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఎదులాపురం, అక్టోబర్ 29 : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సర్వే కోసం ఆయా బ్లాక్‌ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఐటీడీఏ పీవో

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, అక్టోబర్ 29: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సర్వే ఏవిధంగా చేయాలన్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్‌డీవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీపీవో శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డీఎల్పీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వివిధ జిల్లాల నుంచి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెక్రటేరియేట్ నుంచి సమగ్ర ఇంటింటి సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సామాజిక, ఆర్థిక కుటుంబ సర్వేకు సంబంధించి విధివిధానాలను అధికారులకు తెలియజేశారు. సర్వే నిర్వహణకు సంబంధించి ఇప్పటికే జిల్లాకు ఐదుగురు చొప్పున అధికారులతో 240 మందికి హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు శిక్షణలు నిర్వహించాలన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సూపర్‌వైజర్లందరూ ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వేలోని పది శాతం సర్వే వివరాలను ర్యాండమ్‌గా పరిశీలించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు

పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ ఆడుతున్న మహిళ ఉపాధ్యాయులు

తాంసి(భీంపూర్), అక్టోబర్ 29 : భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు చేపట్టారు. ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి విద్యార్థులతో కలిసి ఆడి పాడారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్ఎం మధుసూదన్, ఉపాధ్యాయులున్నారు.

ఎదులాపురం, అక్టోబర్ 29: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ ఆడిపాడారు. ఇక్కడ హెచ్ఎం రమేశ్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

రైతులకు బాసటగా వరి కొనుగోలు కేంద్రాలు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 29: రైతులకు బాసటగా తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యేఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని సత్తనపల్లి గ్రామంలో పీఏసీఎస్ అధ్వర్యంలోఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, సత్తనపెల్లి పీఏసీఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్, సీఈవో తూప్రాన్ శ్రీనివాస్, దొనికెని దయానంద్, తోట సత్యం, నిమ్మల రమేశ్, ఆకుల వెంకగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : సత్తనపల్లిలో వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ టౌన్, అక్టోబర్